సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
గురువారం 11 డిసెంబర్ 2025 పేజీలు 8



# నేడే తొలిదశ పోలింగ్

## 14 మండలాలు.. 318 గ్రామపంచాయతీలు.. బరిలో 5600 మంది అభ్యర్థులు

### విధులు నిర్వహించేందుకు 7వేల మంది సిబ్బంది



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
నల్గొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడత 14 మండలాలలోని 318 గ్రామపంచాయతీలలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ, స్వీకరణ (డి ఆర్ సి) కేంద్రాన్ని తనిఖీ చేశారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు సుమారు 7000 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని ,ఈ ఎన్నికలలో 5600 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక డిఆర్సి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక ఒక్కో మండలానికి రూట్ అధికారులతో పాటు, ఇద్దరు లేదా ముగ్గురు జోనల్ అధికారులను సైతం నియమించామని , ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు కలెక్టర్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి టి పోల్ లో పోలింగ్ శాతాన్ని నమోదు చేసేందుకు ఏర్పాట్లు చేశామని, పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రమే సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్తారని, వారికి అవసరమైన భోజనం, వసతి అన్ని ఏర్పాట్లు చేశామని, అంతేకాక ప్రత్యేకంగా వారికి ఉపయోగపడే బ్రష్,పేస్ట్ వంటివాటితో కిట్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ మెటీరియల్ ను సరిగా చూసుకోవాలని, ఒకవేళ ఏదైనా మెటీరియల్ సరిపోకపోతే తక్షణమే ఎంపీడీవోను లేదా డిఆర్డిఓను సంప్రదించాలన్నారు. పోలింగ్ నిర్వహణ సమయంలో ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా చూడాలని, పోలింగ్ కేంద్రం నుండి ఎలాంటి పేపర్లు బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం పోలింగ్ ను ప్రారంభించాలని, ఒకసారి ప్రతిపాదించిన ఏజెంట్లను ఎట్టి పరిస్థితులను మార్చవద్దని అన్నారు. టెండర్, ఛాలెంజ్ ఓట్ల విషయంలో పూర్తి జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా గొడవలు జరిగేందుకు ఆస్కారం ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరికైనా వైద్య పరమైన అత్యవసర పరిస్థితి ఏర్పడితే తక్షణమే పిహెచ్ సి డాక్టర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ టీము వారికి సంబంధించిన రూటు, జోనల్ అధికారుల ఫోన్ నంబర్లు కలిగి ఉండాలని చెప్పారు. ఓటర్లు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం ఆమోదించిన 14 కార్డులలో ఏదో ఒక కార్డును గుర్తింపుగా చూపించి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అనుమతించాలన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ కు ఏర్పాటు చేయాలని, వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేయాలని



చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ ,తహసిల్దార్ పరుశురాం, ఎంపీడీవో యాకూబ్ తదితరులు ఉన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

## నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మునుగోడు,మేజర్ న్యూస్:**గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీలో భాగంగా దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ ను ముందుగా పంపించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం ఆమె మండల కేంద్రంలోని సైంట్ జోసెఫ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల డిఆర్సి కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ ఎన్నికల పోలింగ్ సామాగ్రి (మిగతా వార్త 2వ పేజీలో)

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..



**నూతనకల్, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సిబ్బంది నిబంధనల మేరకే విధులు నిర్వహించాలని ఎలాంటి ప్రలోభాలకు గురైనా, విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం స్టేజ్ 2 ఆఫీసర్లతో పాటు పోలింగ్ నిర్వహణ సిబ్బందికి అవగాహన కల్పించి వారికి కేటాయించిన గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సిబ్బందికి (మిగతా వార్త 2వ పేజీలో)

సూర్య విలేకరులు కావలెను
నల్లగొండ జిల్లాలో
దేవరకొండ, దేవరకొండ రూరల్,
డిండి , వేములపల్లి,
మాడ్గులపల్లి, తిప్పర్తి
సూర్యాపేట జిల్లాలో
మోతే, కోదాడ రూరల్ డేట్‌లైన్లకు
విలేకర్లుగా పనిచేయుటకు ఆసక్తి
ఉన్నవారు ఈక్రింది ఫోన్ నంబర్‌కు
సంప్రదించగలరు
సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# నేడే పంచాయతీల ఎన్నికల తొలిదశ పోలింగ్

## 152 పంచాయతీలు.. 1241 వార్డులకు ఎన్నికలు
## 1440 బ్యాలెట్ బాక్సులు సిద్ధం
## 1500 మందితో బందోబస్తు
## అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** పంచాయతీల ఎన్నికల తొలి విడత పోరుకు నేడు పోలింగ్ ప్రారంభం కానుంది. గురువారం 8 మండలాల పరిధిలో మొదటి విడత ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ప్రధానంగా మొదటి విడత ఎన్నికలలో 8 మండల పరిధిలోగల 159 గ్రామ పంచాయతీలు 1442 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా ఇందులో 7 సర్పంచ్ స్థానాలు 198 వార్డుల స్థానాలు ఏకగ్రీవం కావడంతో వీటిని మినహాయించి మిగిలిన 152 సర్పంచ్ స్థానాలకు 1241 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలోగల సూర్యాపేట మండలంలో 24గ్రామాలు,178 వార్డులు, తుంగతుర్తి మండలం లో 23 గ్రామాలు 198 వార్డులు,తిరుమలగిరి లో 12 గ్రామాలు,95 వార్డులు,ఆత్మకూరు యస్ లో 30 గ్రామాలు,213 వార్డులు, జాజిరెడ్డి గుడెం మండలంలో 17 గ్రామాలు, 135 వార్డులు,మద్దిరాల లో 15 గ్రామాలు, 136 వార్డులు,నాగరం మండలం లో 14 గ్రామాలు ,128 వార్డులు, నూతన్ కల్ లో 17 గ్రామాలు,158 వార్డులు ఉన్నాయి. అయితే ఇందులో ఏడూ సర్పంచ్,198 వార్డులకు సభ్యులు ఏకగ్రీవం అయ్యాయి.వీటిలో సూర్యాపేట మండల%శీ% లోని దుబ్బతండా,తిరుమలగిరి మండలంలోని సిద్ధి సముద్రం తండా,మోండి కుంట తండా,రాజ్యనాయక్ తండా,కొఖ్యనాయక్ తండా, మద్దిరాల మండలంలో గుట్టకింది తండా,తుంగతుర్తి మండలం లోని తూర్పు గూడెం గ్రామాల సర్పంచులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఆత్మకూరు యస్ లో మండలంలో 59 మంది వార్డు సభ్యులు, జాజిరెడ్డి గుడెం మండలంలో 17 మంది సభ్యులు,మద్దిరాల మండలంలో 12 మంది, నాగరం మండలం లో నలుగురు,నూతన్ కల్ లో మండలం లో ఏడుగురు, సూర్యాపేట మండలంలో 42 మంది,తిరుమలగిరి మండలంలో 37 మంది,తుంగతుర్తి మండలం లో 20 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమే. వీరు మినహాయించి గురువారం 152 సర్పంచ్ అభ్యర్థులు 1241 వార్డు సభ్యులకు ఎన్నికలు జరపనున్నారు. ఈ క్రమంలో ఎనిమిది మండలాల్లో మొత్తం గ్రామాలలో 2,31,851 మంది ఓటర్లున్నారు. అందులో 115141 మంది పురుషులు,116705 మంది మహిళలు,ఐదుగురు ఇతరులు ఉన్నారు. ఈ క్రమంలో అధికారులు పోలింగ్ ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఎన్నికల పోలింగ్ సమయంతో పాటు కౌంటింగ్ నిర్వహించడానికి అధికారులను నియమించారు. జోనల్ అధికారులు 28 మంది,1250 మంది పీవో లు,1400 మంది ఓ.పీవో లు,రూటు అధికారులు, ఉపయోగించే బస్సులు , ఉపయోగించే కార్లు జోన్ అధికారుల కోసం, మైక్రో అబ్జర్వర్లు , ప్రత్యేక టీంలు, నోడల్ అధికారులు, లైజన్ అధికారుల తో పాటు బ్యాలెట్ బాక్స్ లు 1440, జిల్లా అధికారులతో పాటు అదనపు ఎస్పీలు - 2, డిఎస్పీ లు - 8, ఇన్స్పెక్టర్ లు - 15 , సబ్ ఇన్స్పెక్టర్ లు - 50, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హెూంగార్డు కలిపి 1500 మంది బందోబస్తు లో ఉండనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో, ప్రత్యేక బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ విధుల్లో ఉంటారు.ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,యస్పీ నర్సింహాలు విజ్ఞప్తి చేశారు. నేటి ఎన్నికల నిర్వహణ కు ఎలా%శీ%టి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా ఏర్పాట్లు పూర్తి చేశామని వారు స్పష్టంచేశారు. ఈ క్రమంలో అన్ని గ్రామాలకు బుధవారంపోలింగ్ సామగ్రిని తరలించారు. ప్రధానంగా ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభించి ముందుగా వార్డు సభ్యులు ఫలితాలు చెప్పిన తర్వాత చివరికి సర్పంచ్ రిజల్ట్ ను ప్రకటిస్తారు. ఆ తర్వాత గెలిచిన వార్డు సభ్యుల ఆమోదం మేరకు ఉప సర్పంచ్ ఎంపిక చేస్తారు. ఈ క్రమంలో గురువారం నుండి ఎన్నికలు జరగనుండడంతో విజయం సాధించేందుకు అభ్యర్థులు విశ్వ ప్రయ త్నం చేస్తున్నారు. ఇందుకుగాను ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మద్యం, డబ్బును వెదజల్లుతున్నారు. నేటి పోలింగ్, కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది.

## క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ, స్వీకరణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని పంపిణీ చేసే సమయంలో స్టాట్యూటరీ,నాన్ స్టాట్యూటరీ పేపర్ల ప్రాధాన్యతను తెలియజేయాలని, అలాగే ప్రతి పోలింగ్ టీం వారికి సంబంధించిన జోనల్ అధికారి, రూట్ అధికారుల ఫోన్ నెంబర్లు కలిగి ఉండాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు పి ఓ డైరీ నిర్వహణ,టెండర్,ఛాలెంజ్ ఓట్ల విషయంలో తీసుకొనే జాగ్రత్తలు మరోసారి తెలియజేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఒకవేళ మెటీరియల్ సరిపోకపోతే తక్షణమే ఎంపీడీవో ద ృష్టికి తీసుకురావాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ నేలపట్ల నరేష్ మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం,మునుగోడు పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించినటువంటి పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నియమావళి ప్రకారము ఎన్నికల సమయము పూర్తయ్యే వరకు అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులకు గురైన ఎన్నికల ప్రత్యేక అధికారులకు సమాచారం అందించాలని,ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని,సిసి కెమెరాలతో పాటు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల విధులకు గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల విద్యాధికారి రాములు నాయక్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి: జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:



పంచాయతి ఎన్నికల్లో బందోబస్త్ విధుల్లో సిబ్బంది అప్రమత్తం గా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. డిసెంబర్ 11 న జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట , తుంగతుర్తి నియోజకవర్గ పరిధి లోని మండలాల్లో ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి పట్టణంలోని సూర్యాపేట పంక్షన్ హాల్ లో బుధవారం విధులు నిర్వహణపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమన్నారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలన్నారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమ పద్దతిలో ఉంచాలని అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లో రానివ్వోద్దన్నారు. 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# పాపమ్మకు దిక్కెవరు?

### ఆధార్ లేదు..రేషన్ లేదు.. పెన్షన్ లేదు
### ఒంటరి జీవితం గడుపుతూ దిక్కుతోచని స్థితిలో ఉన్న మహిళ



**హుజూర్ నగర్ /నేరేడుచర్ల మేజర్ న్యూస్ :** అనాథలకు ,అభాగ్యులకు అండదండ లేకుంటే బతుకు భారమేనా అన్నట్లు తయారయింది పాపమ్మ పరిస్థితి. ఉమ్మడి నేరేడుచర్ల మండలం ప్రస్తుత పాలకీడు మండలం గుండ్లపాడు గ్రామంలో పుట్టి పెరిగిన పాపమ్మ నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామానికి చెందిన పులి అంజయ్యతో వివాహం కాగా బ్రతుకుతెరువు నిమిత్తం నేరేడుచర్లలో సిమెంటు ఇటుకల తయారీ కంపెనీలో సుమారు పది సంవత్సరాలపాటు భార్యాభర్తలిద్దరూ కూలీలుగా జీవనం సాగించగా వారికి మగ బిడ్డ జన్మించి కొన్నాళ్లకే మరణించగా కొంతకాల అనంతరం అనారోగ్య కారణాలతో పాపమ్మ భర్త అంజయ్య మృతి చెందగా నేడు అనాథగా మారింది. పాపమ్మ భర్త మరణం తర్వాత తన అమాయకమైన వ్యవహార శైలితో ఒక్కతే కొన్నాళ్ళు అదే ఇటుకల కంపెనీలో పని చేసిన కంపెనీ మూతపడగా బ్రతుకుతెరువు కోసం నేరేడుచర్ల పట్టణంలోని విశ్వనాథ్ హెూటల్లో కూలి గా పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. పది సంవత్సరాల క్రితం భర్త చనిపోయిన వితంతువు పెన్షన్ రాకపోవడంతో తెలిసినవారిని అడగగా ఆధార్ సరిగా లేదని వాటిని సరి చేసే ప్రయత్నం చేసినప్పటికీ ఫలించక నేటికీ పెన్షన్ రాక ఆధారం లేక కూలీగా జీవనం సాగిస్తూ బతుకు వెల్లదీస్తోంది. ఆధార్ అన్నింటికీ తప్పనిసరి చేసిన ప్రభు త్వం సమస్యలను నివృత్తి చేయడంలో విఫలమైంది. స్థానికంగా సమస్య తీరే అవకాశం లేక రాజధాని వరకు వెళ్లాల్సిన పరిస్థితి తోడు లేక ఎవరు సహకరించక వెళ్లలేని పరిస్థితి. ఓట్లప్పుడు ఓట్ల కోసం పాట్లు పడే నాయకులు సైతం, పేద బడుగు బలహీన వర్గాల సమస్యలే మా ఎజెండా అనే వారు ఇలాంటి అభాగ్యులను పట్టించుకునే పరిస్థితి లేదు. కనీసం ఆధార్ లేక ఓటు హక్కు సైతం నమోదు చేసుకోలేని ఇలాంటివారీ పట్ల ప్రభుత్వ అధికారులం స్వచ్ఛమైన పరిపాలన సేవలు అందిస్తామని చెప్పే వారు ఇలాంటి వారిని గుర్తించడంలో విఫలమయ్యారని చెప్పాలి.ఇప్పటికైనా ప్రజాస్వామికదేశంలో అర్హత ఉన్న ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం పొందలేని పాపమ్మ లాంటి నిర్భాగ్యులకు అండ,దండ ఎవరూ లేరు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆలోచన కాకుండా నేను నిస్వార్థమైన నాయకుడ్ని, సేవకున్ని, అధికారినే అనే ప్రతి ఒక్కరూ ఆలోచించి పాపమ్మకు సహాయం అందించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాత నిర్వహించాలి

## గ్రామ పంచాయితీ ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
## విజయోత్సవ ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు
## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** జిల్లాలో 11వ తేదీ గురువారం నాడు మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల జరగనున్న నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకు నేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్ అన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు ,సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ,పర్యవేక్షణ మరియు క్రమశిక్ష ణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు,ఎలక్షన్ తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహనకలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 163 (బి.యన్.ఎస్.ఎస్)యాక్ట్ అమల్లో ఉంటుం దని, పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల ఎవ్వరినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్,ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్త గా తనిఖీ చేయాలని అన్నారు.ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి అని అంద ుకు లోకల్ ఎస్సై, రూట్ మొబైల్ ఇంచార్జి అధికారి కమ్యూనికేషన్ లో ఉంటూ కో ఆర్డినేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న మొబైల్ రూట్ లను, వాటి పరిధిలో కి వచ్చే గ్రామాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలను, ఆక్కడ నియమించిన పోలీస్ అధికారుల వివ రాలను పరిశీలించి ఆయా రూట్ లలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకో వాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగింపు,ర్యాలీలకు అనుమతి లేదని ఈ సందర్భంగా తెలియజేశారు.


# స్థాయిని మరచి విమర్శలు చేయడం మానుకోవాలి



**మోత్కూర్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించ డానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ స్థాయిని మరిచి విమర్శలు చేయడం మానుకోవాలని బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మతిస్థిమితం కోల్పోయి అడ్డగోలుగా మాట్లాడడం చూస్తే బీ ఆర్ఎస్ నాయకులకు ఈ రాష్ట్రంలో అధికారంలోకి రాలేమోననే భయం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. విద్యార్థి నాయకుడునని చెప్పుకునే కిషోర్ కుమార్ ఏ రోజు నిరుద్యోగుల గురించి మాట్లాడలేదని,సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులు, నిరుద్యోగుల కోసం నిరంతరం ఆలోచన చేస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే 60వేల ఉద్యోగాలను భర్తీ చేయడమే కాకుండా, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళను 20వేల కోట్లతో నిర్మిస్తుంటే కళ్ళున్న చూడలేని కబోదుల్లాగా బీఆర్ ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. తుంగతుర్తి నియోజవర్గ ప్రజలు కర్రు కాల్చి 50 వేల మెజార్టీతో ఓడగొట్టి వాతలు పెట్టినా ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారన్నారు. మరోసారి ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్,మాజీ కౌన్సిలర్ కళ్యాణ్ చక్రవర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి,పోచం జగన్నాధం, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి మందుల సురేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,అన్నెపు పద్మ, పల్లపు సమ్మయ్య,పోలినేని స్వామి రాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ పాలోజు శేఖర చారి, అశోక్ రెడ్డి,దశరథ తదితరులు పాల్గొన్నారు.

# భయపెట్టి నేరాంగీకారం చేయించడం నేరం

## ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్




**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్ః** భయపెట్టి బెదిరించి నేరాన్ని అంగీ కరింపజేయడం చట్ట ప్రకారం నేరమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక గ్రీన్ ఉడ్ పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 32 వరకు పౌరులకు ప్రాథమిక హక్కులు లభించాయని వాటికి విఘాతం కలిగించటం శిక్షార్హమన్నారు. జాతి మత లింగ వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు రాజ్యాంగ ద్వారా కల్పించబడ్డాయన్నారు. పౌరులకు లభించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లయితే ఆర్టికల్ 226 ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని, ఆర్టికల్ 32 ద్వారా భారత దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయం పొందవచ్చును అన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలందరికీ నిర్బంధ విద్య రాజ్యాంగం ద్వారా లభించిందని అలాగే చట్టం ముందు అందరూ సమానులే అని చట్టం ఏ ఒక్కరికి చుట్టం కాదని రాజ్యాంగం ద్వారా స్పష్ట పరచడమైనది అన్నారు. పౌరులందరికీ స్వేచ్ఛ సమాన హక్కులు ప్రసాదింప చేయబడినప్పటికీ సహేతుకమైన కారణాల చేత కొన్ని సందర్భాలలో ఆంక్షలు విధించడం కూడా జరుగుతుందని అది రాజ్యాంగం ద్వారా సమర్థనీ యమేనన్నారు. పౌరులందరికీ సమాన హక్కులు కల్పించినప్పటికీ మహిళల, బాలికల హక్కుల పరిరక్షణ కొరకు వారికి కొన్ని ప్రత్యేక చట్టాలు చేయబడ్డా యని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు సైదులు, ఏజీపీ సురేష్ కుమార్, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు బాలకృష్ణ, నారాయణరెడ్డి, సైదా హుస్సేన్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, ఉదారి యాదగిరి, బుడిగ నరేష్, సంధ్యారాణి, పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, చైర్మన్ లూర్తు మర్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, కోర్టు సూపరింటెండెంట్ సైదా నాయక్, మండల న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE , RANGRA REDDY DISTRICT AT L.B.NAGAR
O.S. NO. 213 OF 2024.
Between:
Sri Naval Kishore Agarwal and Three Others ....Plaintiffs
And
Sri Mamidishetti Raja Shekar and another ....Defendants
To
Defendant No.1: Sri Mamidishetti Raja Shekar S/o Mamidishetti Nemarthi Aged about 36 years, Occ: Pvt. Employee Resident of 5-63/4/3, Kudakuda, Chivvemla Mandal, Nalgonda District, Telangana State-508 213.
Take notice that the above-named plaintiffs have instituted the above suit against you for perpetual injunction for the suit schedule property plot No: 117, admeasuring 267 square yards (60 feet x 40 feet) in Survey No. 58 part and 58/1/N, in Ward No. 8, Block No.7, situated at KARMANGHAT VILLAGE Saroornagar Revenue Mandal, Ranga Reddy District, under Greater Hyderabad Municipal Corporation within the limits of L.B.Nagar, Circle and bounded as North: Plot No 116, South: Plot No 118(East & West part of Defendant No.1 and 2 property), East: Plot No. 96, West:30 feet wide road. You are hereby summoned to appear before this Hon'ble court in person on 26.12.2025, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By order of the Court//
P.VENU GOPAL, Advocate
H.NO. 5-7-68, Plot No.207-209/B,
B.N.REDDY NAGAR,
Vanasthalipuram, Hyderabad

# గడపగడపకు సాయన్న ప్రచారం



**రామన్నపేట మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి కునూరు సాయికుమార్ గౌడ్ కి గ్రామంలోని ప్రజలు మంగళ నిరాజనం పడుతున్నారు ప్రచార హెూరు ఊపందుకుంది గ్రామంలోని ప్రతి ఒక్కరు కుల మతాలకతీతంగా సాయికుమార్ గెలుపు కై కృషి చేస్తున్నారు ఈ ప్రచార కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అంతరి పద్మా రమేష్ గౌడ్ యువకులు, మహిళలు గ్రామ పెద్దలు చిన్నలు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్ః** హుజూర్ నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం హుజూర్ నగర్ నందు బుధవారం మండల అభివృద్ధి అధికారి దేవి రెడ్డి సుమంత్ రెడ్డి అధ్యక్షతన గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ ఎన్నికలఖర్చు నిర్వహణ పై అవగాహన సదస్స నిర్వహించారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు ఎక్కువ రాదు అన్నారు పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో ఆర్డీవో శ్రీనివాసులు , ఎన్నికల అధికారి చందా శ్రీనివాస్ , డిప్యూటీ తాసిల్దార్ నాగేందర్ టి ఓ టి ఆర్.( శీనివాస్ సూపర్నెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి ఎన్నికల ప్రచారంలో ఘర్షణ

## బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి
## బిఆర్ఎస్ కార్యకర్త ఉప్పల మల్లయ్య మృతి
## గ్రామంలో నెలకొన్న విషాదఛాయలు
## గ్రామాన్ని మోహరించిన పోలీసు బలగాలు



**నూతనకల్, మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్త ఉప్పుల మల్లయ్య (55) మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మృతుడు మల్లయ్య కోడలు బిఆర్ఎస్ పార్టీ తరపున వార్డు మెంబర్ గా పోటీ చేసింది.కాగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది.దీనితో రాత్రి తమ పార్టీకి చెందిన కార్యకర్తలను కలవడానికి వెళుతున్న సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురు కావడంతో ఒకరిపై ఒకరు ఆరోపించుకున్నారు.ఈ క్రమంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు వాగ్వాదం చేసుకున్నారు.దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ళు,కర్రలతో బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు దిగడంతో బిఆర్ఎస్ కార్యకర్తలకు తీవ్ర గాయాలు అవడంతో పాటు ఉప్పుల మల్లయ్య తలపై బలంగా దెబ్బ తగలడంతో అక్కడే పడిపోగా అతని తలపై రాయితో బలంగా మోదడంతో మల్లయ్య కు తీవ్ర గాయాలు అయి రక్తస్రావం విపరీతమవడంతో 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందనట్లు వారు తెలిపారు.ఈ దాడుల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య తో పాటు మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రస్తుతం వీరు సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు.మృతుడికి భార్య,ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.గ్రామంలో విశాద ఛాయలు నెలకొన్నాయి.దీనితో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పోలీసుల అదుపులోకి 8మంది నిందితులు..**

లింగంపల్లి గ్రామంలో జరిగినబీఆర్ఎస్ నాయకుడి హత్య కేసుకు సంబంధించిన ప్రధాన నిందితులు 8 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు.హత్యకు పాల్పడిన ప్రధాన నిందితులు ఉప్పుల సతీష్,కొరివి గంగయ్య, వీరబోయిన సతీష్, ఉప్పుల గంగయ్య, ఉప్పుల ఎలమంచి, వీరబోయిన లింగయ్య,కారింగుల రవీందర్,దేశపంగు అవిలయ్యలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినప్పుడు వారు తెలిపారు. ఇట్టి కేసును చేదిందుకు సమర్ధవంతంగా పనిచేసిన సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, తుంగతుర్తి సర్కిల్ సిఐ నరసింహారావు,నూతనకల్ ఎస్సై నాగరాజు,పోలీస్ స్టేషన్ సిబ్బందిని అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి అభినందించారు.

## ఎన్నికలు సంపూర్ణ అవగాహనతో నిర్వహించాలి



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులు సంపూర్ణ అవగాహనతో ఎన్నికలను నిర్వహించాలని పెన్ పహాడ్ తాసిల్దార్ ధరావత్ లాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సత్యా గార్డెన్ లో ఎన్నికల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న జరిగే పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే అధికారుల ఎన్నిక విధులపై అవగాహన కలిగి ఉండి ఎన్నికలను ప్రశాంతంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులు అవగాహన చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పెన్ పహాడ్ మండల అభివృద్ధి అధి కారి జానయ్య,మాస్టర్ ట్రైనర్స్ శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్,నాగయ్య పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..



**సంస్థాన్ నారాయణపూర్,మేజర్ న్యూస్:** ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి అన్నారు. సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో బుధవారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి కొరకై వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రజలంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్పంచ్ లను గెలిపించండి

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** నేడు జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జ్ కందుకూరి లక్ష్మయ్య అన్నారు. గ్రామాల అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ సర్పంచ్ లు గెలుస్తే గ్రామాల్లో నిధులు తెచ్చి గ్రామ సమస్యల పరిష్కారానికి వారు కృషి చేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రతి నిరుపేదలకు అందించేలా కాంగ్రెస్ పార్టీ సర్పంచులు నిత్యం అందుబాటులో ఉంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, రైతులకు బోనస్, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, లాంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలను గ్రామాల్లోని నిరుపేదలకు అందరికి అందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ కి చెందిన సర్పంచ్ల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లకు, వార్డ్ మెంబర్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

## ఎన్నికల విధులు నిర్వహించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి:ఎంపీడీవో గిరిబాబు



చిలుకూరు, మేజర్ న్యూస్: వేదికలో పీ ఓ లకు బుధవారంశిక్షణ కార్యక్రమం చేపట్టారు. పీ ఓ లు నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఎంపీడీవో గిరిబాబు, ట్రైనర్ చందా శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలకు తావివ్వొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఓటీలు పీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్తు



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మండలంలో నేడు జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు విస్తృత బందోబస్తు చేపట్టారు.జిల్లా అదనపు డీసీపీ,ఏసీపీ యాదాద్రి సూచనలతో ఆలేరు ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఐదుగురు సబ్‌ఇన్‌స్పెక్టర్లు,150మంది పోలీసు సిబ్బంది నియోజకవర్గంలో బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు.సమస్యాత్మక గ్రామాల్లో అర్మీడ్ పోలీసులతో అదనపు భద్రతను కల్పించారు.ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో అభ్యర్థులు,ప్రజలు అనుమతి లేని ర్యాలీలు,సమావేశాలు నిర్వహిం చవద్దని పోలీసులు సూచించారు.ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతియుతమైన,స్వేచ్ఛాయుతమైన ఎన్నికల ప్రక్రియకు ప్రజలు సహకరించాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా నిత్య కళ్యాణం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో బుధవారం వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారు లు గర్భాలయంలోని మూలవర్లను మేల్కొల్పి నిత్యారాధనలకు శ్రీకారం చుట్టారు. బిందె తీర్థం బాలభోగం నివేదించారు. కవచమూర్తులకు సువర్ణ పుష్పాలతో అర్చన జరిపారు. వేదమంత్ర పటనాలతో అష్టోత్తరం, స్వర్ణ పుష్పారాధన పర్వాలు కొనసాగించారు. అష్టభుజ మండపంలో శ్రీ సుదర్శన నరసింహ హెూమం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై కళ్యాణమూర్తులను సాయంత్రం అలంకార జోడు సేవల ఊరేగింపు తతంగాలను నిర్వహించారు. దర్బార్ సేవోత్సవం చేపట్టారు. రాత్రి స్వయంభులకు ఆరాధన సహస్రనామార్చన జరిపారు.

## ప్రజాపాలనకాదు.. అరాచకపాలన

**మోత్కూర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజా పాలన కాదని, అరాచక పాలన అని నూతనకల్ మండలం లింగంపల్లిలో బిఆర్ఎస్ నాయకుడు ఉప్పల మల్లయ్య హత్యే ఇందుకు నిదర్శనమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మల్లయ్య హత్య కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని, దీనికి జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. గత పది సంవత్సరాల కాలంలో గాదరి కిషోర్ తుంగతుర్తి నియోజకవర్గంలో నెత్తురుపారిన నేలను, పచ్చని పొలాలతో పరస్పర సహకారంతో పార్టీలకతీతంగా ప్రజలందరూ కలిసి ఉండేలా పాలన కొనసాగించారన్నారు. కాంగ్రెస్ వచ్చిన రెండు సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గం మరో రాయలసీమగా మారుతుందని ఆరోపించారు. తమ నాయకుడు కిశోర్ ఎన్నడు కూడా హత్యా రాజకీయాలను ప్రోత్సహించలేదని, ప్రోత్సహించి ఉంటే కాంగ్రెస్ నాయకులు ఇలా ఉండేవారు కాదన్నారు. పోలీసులు పక్షపాతబుద్ధి చూపకుండా నేరస్థులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రింగు గుర్తుపై ఓటు వేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి



**తుంగతుర్తి, మేజర్ న్యూస్‌:** కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంచాల ప్రవీణ్ రెడ్డి గుర్తు( రింగు) పై ఓటు వేసి అన్నారం గ్రామాన్ని అభివ ృద్ధి చేసుకోండని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందరరేగా అన్నారం గ్రామములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొని మాట్లాడినారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామాలను ఈ ప్రజా పాలన లో అభివ ృద్ధి చేసుకుందాం అని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెసు సర్పంచులను వార్డ్ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. గత 10 సంవత్సరాలలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేయని 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండు ఏళ్లలోనే అమలు చేసిందని అన్నారు. అన్నారం గ్రామానికి 40 ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందని రాబోయే రోజులలో ఇంకా 100 ఇండ్లను ఇవ్వనున్నట్లు తెలిపినారు. అందువలన కుంచాల ప్రవీణ్ రెడ్డి గుర్తు( రింగ్) పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరినారు. కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనుకు, యూత్ కాంగ్రెస్ జోహార్, దొంగరి సోమయ్య ,యాదయ్య, పొన్నాల స ృజన్, వార్డు సభ్యులు తదితర కాంగ్రెస్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల దీవెనలు నాపై ఉండాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్‌:** ప్రశాంతపురి తండా గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలుపర్చిన అభ్యర్థి కేతావత్ .కిషన్ నాయక్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. గ్రామం పై పూర్తిగా అవగాహన ఉన్న యువకుడి గా గ్రామపంచాయతీ వ్యవస్థపై అవగాహన కలిగిన వ్యక్తి గ్రామ ప్రజలకు సమస్య వచ్చిన ముందుండి కొట్లాడే యువకుడిగా అందరికి అందుబాటులో ఉంటూ నిరంతరం గ్రామ పంచాయతీ అభివ ృద్ధికి క ృషిచేస్తూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాదని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు అందరూ గ్రామ పంచాయతీ అభివ ృద్ధికి సర్పంచ్ అభ్యర్థిగా పోటిచేస్తున్న మీ స్నేహశీలి కేతావత్. కిషన్ నాయన్ కి మీ అమూల్యమైన ఓటు ను ఉంగరం గుర్తుకే వేసి అధిక మెజారిటీతో గెలిపించగలరని ఆయన కోరారు.

## ముమ్మరంగా చెరువు కట్ట మరమ్మతు పనులు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్‌:**చెరువులో పునరుద్ధరణ పనులలో భాగంగా మున్సిపల్ పరిధిలోని పాత నేరేడుచర్ల ఊర చెరువు తోపాటు నరసయ్య గూడెం లోని సొసైటీ కుంట పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ నిధులతో మంత్రి ఉత్తం సహకారంతో పాత నేరేడుచర్ల ఊర చెరువు పనులు జరుగుతుండగా , మున్సిపల్ నిధులతో నరసయ్య గూడెం లోని కుంట వ్యవసాయ పొలాలకు వెళ్లే కట్ట మార్గం చెట్లతో నిండి ఉండడంతో జెసిబి సహాయంతో చెట్ల తొలగింపులతో పాటు రోడ్డు మనమతుల పనులు జరుగుతున్నాయి. బుధవారం నాడు నరసయ్యగూడెంలో జరుగుతున్న పనులను మత్స్య సహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య తో కలిసి మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి పర్యవేక్షించారు.

## ఆదరించండి గ్రామ ప్రజలకు అండగా ఉంటా



**బీబీనగర్,మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ ప్రజలకు ఎల్లవేళల అండగా ఉంటానని రాయరావుపేట స్వదతంత్ర సర్పంచ్ అభ్యర్థి బొర్ర రమేష్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామంలోని ప్రతి వార్డు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ ఆరంభం చేశానని ఆయన తెలిపారు. గతంలో తన భార్య సర్పంచిగా గ్రామాన్ని అభివ ృద్ధి చేసి మండలంలోనే మొదటి స్థానంలో ఉంచారని తెలిపారు. మరొకసారి ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వచ్చానని తనకు అవకాశం ఇచ్చి గ్రామ అభివ ృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన మద్దతుదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**కోదాడ,మేజర్ న్యూస్‌:** సామాజిక సేవా కార్యక్రమాల్లో విశ్రాంత ఉద్యోగులు ఎల్లవేళలా ముందుంటారని అ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతా రామయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలికి వణుకుతున్న నిరుపేదలకు, బిక్షాటన చేసే వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయనమాట్లాడుతూ తమ ఉద్యోగ విరమణ తర్వాత కూడా సమాజానికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడాలనే సంకల్పంతోనే ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు, తిరుపతమ్మ, హాజీ నాయక్,శివాజీ, వీరబాబు, రఘువర ప్రసాద్, వీరారెడ్డి, అహ్మద్, భ్రమరాంబ, విద్యాసాగర్, శోభారాణి,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల ఐకమత్యం అభివృద్ధికి నిదర్శనం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట మండలంలోని నిదాన్ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నారపాక మాధవి యాదయ్య కి నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందనలు తెలిపారు,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పాలకవర్గం సభ్యులకు శాలువాతోసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు,కాంగ్రెస్ పార్టీచేపడుతున్న సంక్షేమ పథకాలకు మెచ్చి ప్రజలు పార్టీలకు అతీతంగా ఏకతాటిపైకి వస్తున్నానటానికి ఈ ఏకగ్రీవ ఎన్నికలే నిదర్శనమని ఈ సందరరేగా అన్నారు.

## ఎన్నికల ఖర్చు నిర్వహణపై అభ్యర్థులకు అవగాహన సదస్సు




**హుజుర్ నగర్ రూరల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలో ఈనెల 17వ తేదీన మూడో విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ లు, వార్డు సభ్యుల ఎన్నికల ఖర్చు నిర్వహణపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో సుమంత్ రెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఖర్చు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి చందా శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ నాగేందర్, శ్రీనివాస్, సూపరిండెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న రావి సురేష్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్‌:** మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రావి సురేష్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామ అభివ ృద్ధి నాలక్ష్యం అని అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని అభివ ృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం అని గ్రామంలోని సమస్యలను స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నిధులు తీసుకువచ్చి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు అంతేకాకుండా ఒకసారి అవకాశం ఇస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, గాదె కరుణాకర్ ,గుండాల సత్యనారాయణ, రావి కిరణ్ రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, కళ్లెం నవీన్ ,వెంకటేష్, చుక్క సురేందర్, యాదగిరి వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్‌:**గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాగంగా రెండవ విడత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం యా దాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత రెండో రోజు ఎన్ని కలు జరుగుతున్న భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్. పరిశీలించారు ఈసందరరేగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ భువనగిరి మండలంలో ఎంత మందికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని, నిన్న నేడు ఎంత మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజుతో రెండవ విడత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి కావడంతో, పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను గుర్తించి వారికి బ్యా లెట్ పేపర్ ఇవ్వాలని తిరిగి సదరు ఓటరు తన ఓటు తన ఓటు బ్యాలెట్ బాక్సులో వేసే వరకు సంబం ధిత అధికారులు గమనించాలన్నారు.

# వివిధ గ్రామాలల్లో కాంగ్రెస్ ప్రచార జోరు

**త్రిపురారం, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పర్యటన త్రిపురారం మండలంలోని స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల వేళ త్రిపురారం మండలంలోని పలు గ్రామాల ల్లో రాజకీయ సందడితో కళకళలాడింది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలను ఘన విజయంతో గెలిపించాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి గ్రామాలల్లో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని ముఖ్య వీధులు,తిరుగుతూ ప్రజలను ప్రత్యక్షంగా కలసిన జయవీర్ రెడ్డి,గ్రామ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ సిద్ధమైన ప్రణాళికలు,సంక్షేమ కార్యక్రమాలు,స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రజలకు వివరించారు. గ్రామ స్థాయిలో అభివృద్ధిని వేగవంతం చేయగల అభ్యర్థిని గెలుపు దిశగా పంపించాలని ప్రజలను కోరారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ,గత కొంత కాలంగా మండలం లోని పలు గ్రామాలు ఎదుర్కొంటున్న రహదారులు, త్రాగునీరు,విద్యుత్ సమస్యలు,రైతు సమస్యలు వంటి అంశాలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.గ్రామానికి మరిన్ని అభివృద్ధి పథకాలు తీసుకురావడంలో పార్టీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళాలు ,కార్యకర్తలు ,యువత,గ్రామ పెద్దలు పాల్గొని ప్రచార



యాత్రను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యే జయవీర్‌బిని ఆత్మీయంగా ఆహ్వానిస్తూ సానుకూల స్పందన వ్యక్తం చేశారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధిస్తే మండలంలోని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే విశ్వాసాన్ని నేతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, భాస్కర్ నాయక్, ఆనముల శ్రీనివాసరెడ్డి,మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పశు ఔషధ బ్యాంక్ నకు 7,200 రూపాయల విలువైన పనిముట్ల విరాళం



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాల పశు ఔషధ బ్యాంక్ ద్వారా అందుతున్న అరుదైన పశువైద్య సేవలను గుర్తించిన జంతు ప్రేమికులు దాత చల్లా వెంకటేశ్వర్లు తన కూతురు చల్లా తేజస్విని మాన్వి పేరు మీద 7200 రూపాయల విలువైన పశు శస్త్రచికిత్స పరికరాలు విరాళంగా బుధవారం అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్యకి అందించారు . సందరరేగా పశువైద్యాధికారి దాతను అభినందించారు. కార్యక్రమములో సిబ్బంది రాజు, చంద్రకళ, అఖిల్, హరికృష, కంపెనీ ప్రతినిధులు సాయిశ్రీనివాస్ పాల్గొన్నారు.

## బహదూర్ పేటలో అగ్నిప్రమాదం

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు బీర్ల ఐలయ్య



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మున్సిపల్ పరిధిలోని బహదూర్ పేటలో సంగి ఎల్లయ్య ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధం అయిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వ్యక్తిగతంగా వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందరరేగా బాధిత కుటుంబానికి ?10,000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు బీర్ల ఫౌండేషన్ తరఫున 50 కిలోల బియ్యం కూడా అందజేశారు.బాధితులకు ధైర్యం చెబుతూ,ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.ఏ.ఏజాస్,బహదూర్‌పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్,కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు,వట్టిపల్లి సోద్దిమల్లయ్య,కూళ్ల బిక్షపతి,వట్టిపల్లి సిద్దిరాజు,పల్లె శ్రీనివాస్,వట్టిపల్లి లక్ష్మణ్,సంగి మైసయ్య,కమ్మపల్లి శివకుమార్,కాసుల భాస్కర్,పర్శ నరేష్,శ్రీను,తిరుపతి,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**కోదాడ,మేజర్ న్యూస్:** కె .ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా నిర్వహించిన విద్యార్థుల చైతన్య సదస్సులో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్,తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలుసుకొని, వాటిని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని, ఈ హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించాలని, మానవ హక్కులు జాతి, కుల, మత, వర?, వర్గ, లింగ భేదాలకు అతీతంగా రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి కల్పించబడ్డాయని ఆయన అన్నారు. మానవ హక్కుల వలన ప్రతి పౌరుడు స్వేఛగా జీవించడానికి అవకాశం ఉందన్నారు.విద్యార్థులు మానవ హక్కులను స్వేఛగా అనుభవిస్తూ ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా సమాజంలోని వారికి తెలియజెప్పాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు మానవ హక్కులు – సమాజ స్వేఛ్ఛ అనే అంశంపై వ్యాసరచన పోటీ, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. యాదగిరి, జి. రవి కిరణ్, ఎస్. గోపికృష?, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కె .ముస్తఫా, నాగరాజు తిరుపతయ్య, ఎస్. కె ఆరిఫ్, డి. ఎస్.రావు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న డాక్టర్ సహజ



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామ బిజెపి పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ రాపోలు సహజ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు గ్రామంలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు తీసుకొచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ అభివృదే నా ప్రధాన లక్ష్యం అని దాసిరెడ్డి గూడెం గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బాలగోని లక్ష్మీనారాయణ గౌడ్, గోదా అచ్చయ్య, ఫాలోజు రాజయ్య, నారి రమేష్,బిజెపి పార్టీ నాయకులు బందారపు రాములు ,రావుల పద్మారెడ్డి, దంతూరి పరమేశు ,నాయకులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేసిన గుట్ట స్వామి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బోల్లెపల్లి గ్రామంలో మందుల సంఘం జిల్లా అధ్యక్షులు పిన్నపురాళ్ళ గుట్ట స్వామి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోదా భాగ్యలక్ష్మి మల్లేష్ గౌడ్ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని మందుల వారి గూడెంలో ప్రచారం నిర్వహించారు మందుల వారి గూడెంలో నాలుగు వార్డులో ఉన్న ఓటర్లు ఓటు వేసి నాలుగు వార్డులను ఏకగ్రీవంగా గెలిపించాలని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మా గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అభివృద్ధి చూసి గ్రామ ప్రజలు గోదా భాగ్యలక్ష్మి మల్లేష్ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మా కుల సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాం ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ యూత్ కాంగ్రెస్ ఫిలిప్,సుమలత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదు



హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని చక్కర వీరారెడ్డిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశంకాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థుల విజయానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చిగురు కార్యక్రమంలో చీకురి అంజయ్య, శాసనాల నాగ సైదయ్య, వెంగల్రెడ్డి రామచంద్రారెడ్డి, బెల్లంకొండ గురవయ్య గౌడ్, కాల్వ రంగయ్య, పెద్ద వెంకటేశ్వరరావు, బందెల్లి, సైదులు, చికూరి రామయ్య, ఎర్రబోలు అనిల్, గోవిందరావు, సుందరయ్య, నరసింహారావు, నాగుల్ మీరా పాల్గొన్నారు.

## కొండ్రపోల్ ను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ఈనెల 14న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో కొండ్రపోలు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ గా పోటీ చేస్తున్న తనను ఆదరించి ఆశీర్వదిం చండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని సర్పంచ్ అభ్యర్థి పగిడి రాధ రామలింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం కొండ్రపోలు గ్రామపంచాయతీలో మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టి బ్యాడ్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సుదీర రాజకీయ అనుభవంతో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి పెద్ద మొత్తంలో నిధులను తీసుకొని వచ్చి కొండ్రపోల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలు ఆదరించి ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# రాజకీయ హత్యలను ప్రోత్సాహిస్తున్న కాంగ్రెస్

**కాంగ్రెస్ వచ్చింది హత్యా రాజకీయాలు పెరుగుతున్నాయి**

**పదేళ్ల కేసీఆర్ పాలనలో రాజకీయ ఘర్షణ లు లేకుండా చేశాం**

**ఈ ఘటనపై డిజిపీ దృష్టి సారిస్తే మంచిది**

**బి ఆర్ ఎస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు**

**మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే లు**




**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ః** కాంగ్రెస్ హత్యలను ప్రోత్సాహిస్తుందని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే జగదీశ్రెడ్డిఅన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోనినూతనకల్ మండలంలో లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల చేతుల్లో హత్య కు గురైన ఉప్పల మల్లయ్య మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, జిల్లా అధ్యక్షులు లింగయ్య యాదవ్ లతో కలిసి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జిల్లా కేంద్రం లోని జనరల్ ఆస్పత్రి లో పూల మాలలు వేసి నివాళులార్పించారు. కాంగ్రెస్ ఓటమి భయంతోనే ఆరాచకాలకు పాల్పడుతుందన్నారు. బిఆర్ఎస్ మరింత బలపడుతుందని భయం మొదలైంద న్నారు. కాంగ్రెస్ వచ్చింది మళ్ళీ హత్య రాజకీయాలు మొదలయ్యాయన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాజకీయ ఘర్షణ లకు తావులేకుండా పాలన సాగించామని గుర్తు చేశారు.రావణ కాష్టంలా ఉన్న ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రశాంత వాతావరణం పెంచామన్నారు. హామీల అమలులో విఫలమై దాడులకు పాల్పడుతుందన్నారు. కాంగ్రెస్ మంత్రుల అండ దండలతోనే దాడులు జరుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు పోలీసులతో కలిసి భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ లు పోలింగ్ కేంద్రాల్లో కండువాలు కప్పుతున్నారన్నారు. దాడులు హత్యలు చేసిన వారికే పోలీసులు రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు. ఆరు నెలల క్రితం జరిగిన హత్య లో పోలీసుల వైఫల్యం ఉందని అందుకే హత్య లు జరుతున్నాయని దుయ్యబట్టారు. పోలీసులు కంట్రోల్ చేయకపోతే ప్రజలే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారని చెప్పారు. ఈ విషయం పై రాష్ట్ర డిజిపీ ప్రత్యేక దృష్టి సారిస్తే మంచిదని హితవు పలికారు. త్వరలో మల్లయ్య కుటుంబాన్ని కేటీఆర్ వచ్చి పరామర్శిస్తారని బి ఆర్ ఎస్ కార్యకర్తలు అధైర్య పడొద్దన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు రజాక్.,నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్ నాయక్, సురేందర్ నాయక్, బాషా, లవకుశలు ఉన్నారు.

## సిద్దయ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ రాస్తారోకో



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** మండలంలోని పొనుగోడు పెట్రోల్ బంకు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జలగం సిద్దయ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ అప్పన్నపేట గ్రామస్తులు బుధవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో కోదాడ మిర్యాలగూడ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి గంటల పాటు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.సిద్దయ్య మృతదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి ప్రధాన రహదారిపై బీష్మించుకుని గ్రామస్తులు కూర్చోవడంతో ఇరువైపులా వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. గంటసేపు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన సిద్దయ్య కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మృతుడి బంధువులు డిమాండ్ చేశారు. గంటల పాటు సాగిన రాస్తారోకో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు సర్ది చెప్పడంతో చివరకు ఉపసంహరించుకున్నారు.

## విద్యార్థులకు పండ్ల పంపిణీ



**గుండాల, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ దినోత్సవం సందరరేగా గుండాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మానవ హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని ఆహ్వానిస్తూ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందరరేగా అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ,యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సూదగాని హరికృష? గౌడ్,మానవ హక్కులకమిటీ గుండాల మండల చైర్మన్ సోమనారాయణ,వైస్ చైర్మన్ మోహన్, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు ఆవుల సురేందర్,మానవ హక్కుల కార్యవర్గ సభ్యుడు అల్వాల్ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు."ప్రతి విద్యార్థి తన హక్కులు,బాధ్యతలు తెలుసుకుని సమాజానికి సేవ చేయాలి.

## ఆదరించండి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ :**నన్ను ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని అంతమ్మగూడెం గ్రామం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుమ్మి జంగారెడ్డి అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మ గూడెం గ్రామంలో ఎన్నికల ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తనను సర్పంచిగా ఆదరించి గెలిపించాలని ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటానని, గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో ముందుకి తీసుకెళ్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అభ్యర్థి లింగస్వామి మరియు వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**ఈనెల 14న జరిగే రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులనుఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించినట్టయితే అభివృద్ధిని చేసి చూపిస్తారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి నియోజకవర్గ పరిధిలోని మాడుగుల పల్లి మండలంలోని పాముల పాడు చిరుమర్తి ఆగామోత్కూర్ భీమనపల్లి కల్వలపాలెం భూమకల్లు సితా ్యతండా గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని విస్తృతప్రచారంనిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ప్రభుత్వ పథకాలను పొందిన లబ్ధిదారులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వెన్నంటి ఉండిఓటువేసిఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి నాయకులు దామిడి గోపాలకృషా?రెడ్డి యాతం కళింగారెడ్డి కట్టా కృషా?రెడ్డి గడ్డం రాంరెడ్డి చింతకాయల సతీష్ లతోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి..గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ :**తనను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని దోతిగూడెం గ్రామం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి యాట జంగయ్య ముదిరాజ్ అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో ఎన్నికల ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటానని, గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో ముందుకి తీసుకెళ్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అభ్యర్థి బద్దం వెంకట్ రెడ్డి మరియు వార్డు సభ్యుల అభ్యర్థులు , పాండు తదితరులు ఉన్నారు.

## గ్రామ ప్రజల మద్దతుతో అఖండ విజయం సాధిస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని కొనసాగించేందుకు గ్రామ ప్రజల మద్దతుతో మాడుగుల పల్లి మండలం ఇసుకబావిగూడెం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ అభ్యర్థి గా అఖండ విజయం సాధిస్తానని సర్పంచ్ అభ్యర్థి తంగేళ్ల లలిత సీతా రాం రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి అమలుకు సాధ్యం కానీ 420 హామీ లను ఇచ్చి అధికారంలోకి వచ్చి కనీసం రైతులకు అవసరమైన యూరియాను అందించలేదన్నారు. అంతేకాకుండా మహిళలకు ఇస్తా మన్న నెలకు 2500, కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష 16 రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వకుండా మోసం చేయడమే కాకుండా ఆసరా పెన్షన్ లను పెంచి ఇవ్వకుండా వృద్ధు లు వితంతువులు వికలాంగులకు మోసం చేశారన్నారు. ఈనెల 14న జరిగే ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించి గెలిపించా లని ఆమె కోరారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు పరిశీలించిన ఎస్పీ నరసింహ



**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్:** గురువారం రోజున మొదటి విడతలో ఎన్నికలు జరగనున్న సూర్యాపేట మండలం బాలెంల, యార్కారం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకున్న చర్యలను ఏర్పాట్లను పరిశీలించి విధులు నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికల సామాగ్రికి ఎన్నికల అధికారులకు పటిష్ట భద్రత కల్పించాలని ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు సదుపాయాలు కల్పించాలని, ఆంక్షలను పట్టిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు.

# ఎన్నికల విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

## జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** పంచాయతీ ఎన్నికల్లో బందోబస్త్ విధుల్లో సిబ్బంది అప్రమత్తం గా క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. డిసెంబర్ 11 న జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట , తుంగతుర్తి నియోజకవర్గ పరిధి లోని మండలాల్లో ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి పట్టణం లోని సూర్యాపేట పంక్షన్ హాల్ లో బుధవారం విధులు నిర్వహణపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమన్నారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకిత భావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలన్నారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలని అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లో రానివ్వోద్దన్నారు. 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర?యాలు తీసుకోవద్దని సూచించారు. ఎన్ని కలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## పోలింగ్ పటిష్టంగా నిర్వహించాలి



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మండలంలో నేడు జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ పటిష్టంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ నిర్వహణలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలింగ్ అధికారులు జాగ్రత్త గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లాజర్,అధికారులు తహాశీల్దార్ హరిప్రసాద్ , ఎస్సై వెంకట్ రెడ్డి , జోనల్ అధికారులు ఐ.శాంతయ్య , మహేష్ , అశోక్ , మాస్టర్ ట్రైనర్లు కె. అశోక్ రెడ్డి , పి. సైదులు , కె. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమానికే పట్టం కట్టాలి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాలు, అభివ ృద్ధిని చూసిగ్రామ పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పంజాల శ్రీనివాస్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి లు ప్రజలను కోరారు.గ్రామ పంచాయతీ ఎన్నికలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలననే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని అమలు చేసి పేదల కళ్ళల్లో ఆనందం నింపారని వారు తెలిపారు.అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చారని అన్నారు.బీబీనగర్ పట్టణం కేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అనేక నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేశామని,అభివ ృద్ధి సంక్షేమాన్ని చూసి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి పంజాల శ్రీనివాస్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రబీలో మొక్కజొన్న సాగుతో అధిక దిగుబడులు



**మునుగోడు,మేజర్ న్యూస్:** రబీ సీజన్ లో మొక్కజొన్న సాగు పంటతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని మునగోడు వ్యవసాయ సహాయక సంచాలకులు బి. వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రబీ కాలంలో వాతావరణం చల్లగా ఉండడంతో మొక్క పెరు గుదలకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడతాయన్నారు. విత్తనాల ఎంపికలో డిహెచ్ఎం-117, డిహెచ్ఎం-121, 30వి92, 9144 వంటి అధిక దిగుబడి హైబ్రిడ్ రకాలను ఎంచుకోవడం వల్ల మంచి దిగుబడులు లభిస్తాయన్నారు. విత్తనాలను థైరమ్ లేదా కార్బెండజింతో విత్తనశుద్ధి చేయడం మొలక శాతం మెరుగుపర్చడంలో కీలకం అన్నారు. ప్రైవేట్ హైబ్రిడ్ విత్తనాలు విత్తన శుద్ధి చేసినవి 3కేజీ ప్యాకింగ్ లో నమ్మకమైన ధ ృవీకరించబడిన డీలర్ల వద్ద పొందవచ్చునన్నారు. పొలం సిద్ధం చేసేటప్పుడు నేలలో అవసరమైన తేమ నిల్వ ఉండేలా లోతుగా దున్ని మెత్తని నేల తయారు చేయడం అవసరం అని తెలిపారు. వరుసల మధ్య దూరం 60 సెం.మీ మరియు మొక్కల మధ్య 20 సెం.మీ ఉంచి విత్తడం వల్ల మొక్కలకు తగినంత కాంతి, గాలి, పోషకాలు అందుతాయన్నారు. ఎరువుల నిర్వహణ మరియు రోగాలు పురుగుల నియంత్రణ పాటిస్తే రబీ సీజన్లో ఆరుతడి పంటగా మొక్కజొన్న సాగు చేసిన రైతులు ఎకరాకు 25 నుండి 35 క్వింటాళ్ల వరకు అధిక దిగుబడిని సాధించగలరన్నారు. మరిన్ని వివరాలకు మునుగోడు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చున్నారు.

## అధికార పార్టీ అభ్యర్థి గెలుపుతోనే గ్రామ అభివృద్ధి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుతోనే గ్రామపంచాయతీ అభివ ృద్ధి సాధ్యపడుతుందని మిర్యాలగూడ నియోజవర్గం పల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నన్నేబోయిన.పార్వతిలింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం తన మద్దతు దారులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు క ృషి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి పెద్ద మొత్తంలో అభివ ృద్ధి నిధులు తీసుకుని వచ్చి తోపుచర్ల గ్రామపంచాయతీ సమగ్ర అభివ ృద్ధికి క ృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

## మల్లారెడ్డిపల్లి సర్పంచ్‌గా నల్ల సుమిత రఘుమారెడ్డి



చింతపల్లి, మేజర్ న్యూస్: నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా నల్ల .సుమిత రఘుమారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. సర్పంచ్ తో పాటు గ్రా మంలో 8 వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. చాలా ఏళ్ల తర్వాతమల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఊరి ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.నల్ల .సుమిత రఘుమా రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో అన్ని గ్రామాల కంటే మన గ్రామాన్ని ఎక్కువ అభివ ృద్ధి చేస్తానని అన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో మాపై నమ్మకం తో సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసినందుకు మీ నమ్మకాన్ని వమ్ముచేయానని ఈ యొక్క ఎన్నికకు సహకరించిన గ్రామపెద్దలకు , ప్రజలకు క ృతజ్ఞతలు ,ధన్య వాదములు తెలియజేసారు.. అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మరియు సహకరిస్తానని అన్నారు .

## 4 గ్రామాలు ఏకగ్రీవం..



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలంలోని 36 గ్రామ సర్పంచ్లకు నాలుగు గ్రామాలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి, ఎంపీడీవో సుజాత తెలిపారు.నల్ల. సుమితమల్లారెడ్డిపల్లి, మేడపు .అంజయ్య తక్కలపల్లి, బాలాజీతండా,జరుపులతండా ఏకగ్రీవమయ్యాయి. 294 వార్డులకు 26 వార్డు లు ఏకగ్రీవం.జరుపులతండా వార్డులు 8, బాలాజితండా-6, మల్లారెడ్డిపల్లి-8, తక్కలపల్లి-6 వార్డు మాత్రమే పాలెం తండా- 6,7,8 వార్డులు .

## ఇంటింటి ప్రచారంలో కల్లూరి అనిత



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగుల పల్లి మండలం ఇసుకబావిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కల్లూరి అనిత వెంకట్ రెడ్డి తన గెలుపే ధ్యేయంగా తన మద్దతు దారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలలోకి దూసుకుపోతున్నారు. ఈనెల 14న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటువేసితననుఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనను ఎన్నుకున్నట్లయితే స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,ఎంపీకుందూరు రఘువీర్ రెడ్డి,ల సహకారంతో గ్రామపంచాయతీని అన్నిరంగా లలోఅభివ ృద్ధిచేస్తానన్నారు. ప్రజాసమస్యలేతనసమస్యలుగా భావించి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పని చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచుకంటి నాగిరెడ్డి తోపాటు వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః మండలంలో19 గ్రామపంచాయతీలు ఉండగా అందులో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.బూరుగుల తండా గ్రామ సర్పంచ్ గా మాలోతు నాగు, పులగం బండ తండా సర్పంచిగా బానోతు మంగమ్మ, పత్తేపురం సర్పంచ్ గా ఏదుల సుజిత ఏకగ్రీవమయ్యారు. మిగతా గ్రామపంచాయతీలలో లాల్ లక్ష్మి పురంలో గంజాయి శ్రీనివాస్, పర్వతం చిన్న వెంకన్న, యడవల్లి నరేష్, పెంచికల్ దిన్నెలో వింజమూరి వెంకటయ్య, కొత్తపల్లి సైదులు, కందుల మురళి, నర్సింగ చిన్న సోములు,రోళ్లవారిగూడెంలో బానోతు విజయ, బానోతు సంధ్య, కందుల వారి గూడెంలో ఓట్కూరి మాధవరెడ్డి,కందుకూరి సత్యనారాయణ రెడ్డి,దిర్శించర్లలో ప్రార్ధన పోయిన నాగరాజు,బుర్రి శీను, ముకుందాపురంలో ఎల్లమ్మ పల్లె, పల్లె కోటేశ్వరి, పల్లె వెంకటమ్మ, విశ్రాంతి పల్లె, సంధ్యపగిడిపల్లె, చిల్లేపల్లిలో ఎక్కలూరి విజయ,కోడిద అపర్ణ, నాగమ్మ తిప్పన,మద్దూరి సైదమ్మ, దాచారంలో ఆది మల్ల బాబు, చింతకుంట్ల వీరారెడ్డి, పేరు వల్ల లింగారెడ్డి, బోయిళ్ల చిన్న బిక్షం, మందాడి పిచ్చమ్మ, యల్లారంలో దిండిగాల అన్నపూర్ణ,వనజా దిండిగాల, వైకుంఠాపురంలో నామ రంజిత్ కుమార్, బెజ్జం భవాని, కల్లూరులో చల్లసాని మంజుల, నందిపాటి నాగవేణి, నందిపాటి మౌనిక,పల్లెపంగా దివ్యశ్రీ, సోమారంలో భీమ్ శెట్టి శ్రీనివాస్,రహీ మొయిద్దీన్ షేక్, బక్కయ్య గూడెం లో కర్షం రామ నరసయ్య, దానం సుభద్ర, జనాలదిన్నెలో గజ్జి సరిత, తక్కెళ్ళ పద్మ, లంజపల్లి లచ్చమ్మ, మేడారంలో పారేపల్లి సత్యనారాయణ చౌదరి, మధు బాబు కట్టా, బోడలదిన్నె లో ఉషారాణి,వంగాల సుజాత పోటీలో ఉన్నారు.

## అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**ప్రజల సంక్షేమం గ్రామాల అభివృద్ధి కోసం అది కార కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వ దించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మాడుగుల పల్లి మండలంలోని తోపుచర్ల సిత్యాతండా, ఆగా మోత్కూర్ ,చిరుమర్తి, గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు నన్నెబోయిన. పార్వతి లింగయ్య యాదవ్, బొడ్డుపల్లి. శంకరమ్మచంద్రశేఖర్, అండేం.రేణుకయాదయ్య ,మోదుగు.రజిత లింగారెడ్డి లింగారెడ్డి లను ఆశీర ్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు గడ్డం వేణుగోపాల్ రెడ్డి నాయకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి దామిడి గోపాలకృష్ణా రెడ్డి, మంగ యాదగిరి ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ఉషయ్య లలిత నాగిరెడ్డి, షేక్ ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



వలిగొండ, మేజర్ న్యూస్ఃస్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం మండలంలోని టేకుల సోమవారం పహిల్వాన్ పురం,సుంకిశాల ,పులిగిల్ల,మొగిలి పాక,వలిగొండ గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత విద్యుత్తు పథకాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్య ర్థులు,వార్డు మెంబర్లను వారిగుర్తులకు ఓటువేసి అత్యధికమెజార్టీతో గెలి పించా లన్నారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు కుంభం వెంకట్ పాపిరెడ్డి, చేగురి భాగ్యవతి మల్లేశం,చెరుకు లక్ష్మీ శివయ్య గౌడ్,పులిపలుపుల రాములు గౌడ్, బద్దం కరుణశ్రీ పవన్ రెడ్డి,పల్లెర్ల అనూష మల్లేష్,లను గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ సర్పంచ్ లను గెలిపించండి

**తిరుమలగిరి మేజర్ న్యూస్:** నేడు జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జ్ కందుకూరి లక్ష్మయ్య అన్నారు. గ్రామాల అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ సర్పంచ్ లు గెలుస్తే గ్రామాల్లో నిధులు తెచ్చి గ్రామ సమస్యల పరిష్కారానికి వారు కృషి చేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రతి నిరుపేదలకు అందించేలా కాంగ్రెస్ పార్టీ సర్పంచులు నిత్యం అందుబాటులో ఉంటారని అన్నారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా సంకల్పమని గ్రామం లో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకా రంతో సమస్యలను పరిష్కరిస్తానని నిస్వార్ధంగా సేవ చేస్తానని అన్నారుఈ కార్యక్రమంలో నాయకులు భీమిడి మహేందర్ రెడ్డి ఏమిటి లింగారెడ్డి రాఘవరెడ్డి పబ్బు రవీందర్ గ్రామ శాఖ అధ్యక్షులు లోడే వెంకటేశం బంగారి మహిపాల్ పొట్టి పల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌కు సన్మానం



**హాలియా, మేజర్ న్యూస్ః**ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ మిర్యాలగూడ నందు. నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలం, నాయుడుపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన. ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దుండిగల జయమ్మ రవి ని శాలువాతో శాసనమండలి స భ్యులు యం.సి కోటిరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ బిఆం ఎస్ పార్టీ అధ్యక్షుడు వీర్రాజు,బిఆర్ఎస్ నాయకులు మంగ్యా నాయక్, దుండి గల శ్రీను,రవీందర్,బాలాజీ, రహీమ్,జగన్, వెంకటేష్, ఆర్.చెన్న పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం...



**మునగాల, మేజర్ న్యూస్:**ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేస్తా అంటూ మునగాల మండలం పరిధిలోని విజయరాఘవపురం గ్రామపంచాయతీ బీఆం ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సోమపంగు సైదులు,ప్రచారంలో ,దూసు కుపోతున్నారు.బుధవారం గ్రామంలో పలు వార్డు ల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా, తిరుపతమ్మ బండ దగ్గర హమాలీలతో మాట్లాడి మీ యొక్క అమూల్యమైన ఓటు ఫుట్బాల్ గుర్తుకే వేయాలని, మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, హమాలీల బస్తాను ఎత్తుకున్నారు, సర్పంచి అభ్యర్థిగా ఎన్నికైన తక్షణమే నేను మన విజయరాఘవపురంగ్రామంలోరామాలయం పునర్నిర్మాణం నిర్మించడానికి ముందు భాగంలో ఉంటామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వారన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఫుట్బాల్ గుర్తుపై అత్యధిక ఓట్లువేసి తనను గెలిపించాలని అన్నారు. ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గనాయకులు సుంకరి అజయ్ కుమార్, మాజీ సర్పం చ్ సోమపంగు సైదులు మాజీ ఉపసర్పంచ్ గుండు లింగారావు, కత్తి కోట య్య, 8 వార్డుల అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితమైన పోలింగ్ కేంద్రాలు సిద్ధం

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పం చాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే ఆలేరు , ఆత్మకూరు, బొమ్మలరా మారం, రాజాపేట , తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలల్లో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆలేరు మండలం శారాజిపేట .ఆత్మకూరు మండలం సర్వేపల్లి , బొమ్మల రామారం మండలం పక్కిరు గూడెం.రాజాపేట మండలం నర్సాపూర్, యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు.




## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు అంతా సమిష్టిగా కృషి చేయాలని మండల కోర్ కమిటీ నాయకులు అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కోర్ కమిటీ నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజారిటీ స్థానాలు గెలిపించేందుకు కార్యకర్తలంతా కష్టపడి పని చేయాలని వారన్నారు.ార్యక్రమంలో కోర్ కమిటీ నాయకులు తడక వెంకటేష్ , పాక మల్లేష్ యాదవ్ , సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నరసిం హారెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, కాసుల అంజయ్య, కృష్ణారెడ్డి, ఉన్నారు.

## ప్రవర్తన నియమావళిని విధిగా పాటించాలి

**మోత్కూర్, మేజర్ న్యూస్:** సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని విధిగా పాటించాలని ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 10 సర్పంచ్, 85 వార్డు స్థానాలకు జరగనున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి, అభ్యర్థులు చేయవలసిన ఖర్చు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలాజీ మాట్లాడుతూ సంబంధిత అధికారుల ముందస్తు అనుమతులు పొందిన తర్వాతనే వాహనాలు, మైక్ వినియోగించాలని మద్యం,డబ్బు, తదితర వాటితో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని తెలిపారు. సిఐ వెంకటేశ్వర్లు మాటా ్లడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా స్నేహపూర్వక వాతావరణం లో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. తహశీల్దార్ జ్యోతి మాట్లాడుతూ గ్రామాలలో ర్యాలీలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించుకునే ముందు విధిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ పైళ్ళ జనార్ధన్ రెడ్డి, డిటి వెంకటేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ ఆఫీసర్ రామనర్సయ్య, ఎంపిఎస్ఓ కృష్ణ, ఆర్ ఐ సుమన్, ఏ ఈ ఓ లు గోపీనాథ్, అశోక్, సింహ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**వలిగొండ, మేజర్ న్యూస్ః** బిఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బుధవారం మండలం లో నిసంగెం, వర్కట్పల్లి, గోకారం, జాలు కాలువ,గొల్లేపల్లి, నాగారం వలిగొం డ గ్రామాలలో పర్యటించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలి పించాలని అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే అన్ని గ్రామాలలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు కమిటీ హాల్ లు రైతు వేదికలు నూతన భవనాలు వీధిలైట్లు పింఛన్లు పలు అభివృద్ధి కార్యక్ర మాలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే జరిగాయనీ రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ఆ యన అన్నారు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను వార్డు మెంబర్లను గెలిపిం చాలని గ్రామాలలోని ఓటర్లను కోరారు సర్పంచ్ అభ్యర్థులు పల్సం రమేష్ గౌడ్ తాడూరి లలిత లింగస్వామి,కీసరి రమణమ్మ జనార్ధన్ రెడ్డి, గంగాపురం లావణ్య హరిశంకర్ గౌడ్ ఎండి సలీం లును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల రక్షణలో పోలీస్ పాత్ర కీలకం




**నల్లగొండ ప్రతినిధి, మేజర్ న్యూస్:** హక్కులను కాపాడడంలో పోలీస్ పాత్ర కీలకమని,ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నలగొండ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు హక్కులు,వాటి పరిరక్షణ పై తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ మెంబర్,ఉమ్మడి రాష్ట్ర మాజీ సమాచార కమిషనర్ డా.వర్రె వెంకటేశ్వర్లు వివరించారు. మానవ హక్కులు అంటే ప్రతి మనిషికి పుట్టుకతోనే లభించే హక్కులని,జీవన హక్కు,విద్యా హక్కు,మాట స్వేచ్ఛ,న్యాయం పొందే హక్కు, వివక్షను నిరాకరించే హక్కు వంటి హక్కులను ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో .కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజుఎన్ఎస్ఎస్ ప్రోగ్రా మ్ అధికారులు డా. దయానంద్,డా.వసంత,చైతన్య సుధ,పుష్పలత, గ్రంథాలయ అధ్యాపకులు డాక్టర్ సుంకరి రాజారామ్,కళాశాల వైస్ ప్రిన్సిపల్ మంజుల,అధ్యాపకులు డా.సాలయ్య.డా.సునీత,వనజ, అజయ్ కుమార్,రామ్ రెడ్డి, బోగారి రామకృష్ణ సమాచార హక్కువికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, మహిళా అధ్యక్షురాలు యర్ర మాద హేమలత,జిల్లా అధ్యక్షులు బైరు సైదులు గౌడ్, చిత్రం శ్రీనివాస్ తుంగతుర్తి రామకృష్ణ,రాజ్యాధికార సంస్థ యాదగిరి, శివ,ఎస్ హెచ్ వి ఎస్ అండ్ ఎన్ఎస్వీఎస్ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.